# వర్షం కారణంగా కొట్టుకపోయిన రోడ్లను తక్షణమే నిర్మించాలి


### - పలు సంఘాల నాయకులు డిమాండ్



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్7:** నర్సింహులపేట మండలం కొమ్మాలంచ నుండి బొడ్లడా వరకు వెళ్ళు మార్గంలో ఉన్న భారీ వర్షం కారణంగా కొట్టుకుపోయిన కల్వర్ట్ ప్రభుత్వం తక్షణమే నిర్మించాలని సిపిఐ (ఎంఎల్)ఎన్డి ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా నెల్లికుదురు మండలం మొత్తం ఆతలాకుతాళం అయింది.మరీ ముఖ్యంగా రోడ్లు పూర్తిగా సర్వనాశనం అయినాయి దీని మూలంగా ప్రజలకు ప్రయాణం ఇబ్బందిగా మారిందని కొమ్మాలంచ నుండి బొడ్లడా కు వెళ్ళు మార్గ మధ్యలో ఉన్న కల్వర్ట్ వరద మాయంతో మొత్తం కోసుకుపోయి పై రోడ్డు కొట్టుకుపోయిందని కొట్టుకుపోయిన ప్రదేశం లోనే మళ్ళీ కల్వర్ట్ ను నిర్మించాలని కోరూతు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఆ కల్వర్ట్ పరిశీలించి ప్రభుత్వం తక్షణమే నిర్మించాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసి నాయకులు ఇరుగు అనిల్, శనివారం ఆయన అన్నారు.అనంతరం జాటోత్ బిక్షపతి మాట్లాడుతూ..అటువైపు వెళ్ళు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ కు వెళ్లే విద్యార్థులు,అనారోగ్యం తో బాధపడుతున్న వారు నానా అవస్థలు పడుతూ సరియైన వైద్యం అందాకా నరాకాయతనను అనుభవిస్తున్నారని కూలిన కల్వర్ట్ వల్ల చావే శరణ్యమని వారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల బాగుకోసం కల్వర్ట్ ను నిర్మించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిలోకి వరద తడిసి ముద్దైన సరుకులు

### - ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నపం



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్7:** వర్షపు నీరుతో ఇంటిలోకి వరద చేరిన ఘటన మండలంలోని పెద్దనాగరం గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే పెద్దనాగరం గ్రామానికి చెందిన దొనపల్లి లింగయ్య తో పాటు పది మంది ఇండ్లలో బియ్యం బస్తాలు,సరుకులు,ఇతర వస్తులు నీటిలోనే మునిగి పోయాయి.దీంతో స్థానిక ఎమ్మెల్యే ఆదుకోవాలని కోరుతున్నారు. అలానే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అదేవిధంగా చూడాలని అధికారులను కోరుతున్నారు.

# అంచెలంచెలుగా సామాజిక కార్యకర్త నుండి సర్పంచి స్థాయి వరకు...

### - బొల్లి కొండ గ్రామ యువ నాయకుడు రమేష్ నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్7:** గ్రామస్థాయిలో జరగబోవు స్థానిక ఎన్నికల వేడి ఎక్కింది అని చెప్పవచ్చు ఎందుకంటే వివిధ పార్టీలు తమ తమ అభ్యర్థులను ఫైనలైజ్ చేయవలసినటువంటి ఫైనల్ స్టేజ్ వచ్చేసిందని చెప్పవచ్చు నేపథ్యంలో ఎంతో ఉత్కంఠనురేపిస్తున్నటు వంటి బొల్లికొండ గ్రామ పంచాయతీ ఒకపక్క అధికార పార్టీ అభ్యర్థుల్లో ఆశావాహులు మరోపక్క ఇతర పార్టీ సీనియర్ల ప్రాతినిధ్యం అయితే ఈ ఇద్దరి మధ్య అనుకోకుండా ఒక యువ ప్రజా సేవకుడిగా, ప్రజా నాయకుడిగా, ప్రజల నాయకుడి గా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రజా సమస్యల సమాధానం కొరకు అనునిత్యం పాటుపడే వ్యక్తి జాతీయ అవార్డు గ్రహీత, హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్, సామాజిక కార్యకర్త బానోత్ రమేష్ నాయక్ కూడా ఈసారి గ్రామ సర్పంచి స్థాయి లెవెల్ లో దాదాపు ఏకగ్రీవం చేసుకునే అవకాశం కూడా ఉందని చర్చించుకుంటు న్నారు అయితే ఈసారి జరుగుతున్నటువంటి ఎలక్షన్ లో అత్యధిక ప్రాధాన్యత యువకులకు అని వివిధ పార్టీలు చెప్పినప్పటికీ గ్రామంలోని యువకులందరూ కూడా పోటీ చేయాలని భావంతో ఉన్నారు. అయితే బొల్లికొండ గ్రామంలో జరగబోవు ఎన్నికల్లో ఈసారి బాణోత్ రమేష్ నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా ఉంటాడా లేదా ఏదైనా ఇతర పార్టీ నుంచి పోటీ చేస్తాడా అనేటువంటి ఆలోచనలో పడ్డారని చెప్పవచ్చు అయితే రమేష్ నాయక్ వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందు ఉన్నటువంటి వ్యక్తిగా అందరికీ సుపరిచితం అయిన వ్యక్తి. అయితే గతంలో రమేష్ నాయక్ గ్రామస్థాయిలో గల సమస్యల సాధనకు ఏకంగా కలెక్టర్ ని కూడా విజ్ఞప్తి చేసి తమ గ్రామానికి రప్పించుకున్నటువంటి ఘనుడుగా ప్రజలు అభినందించారు, అదే విధంగా అధికార పార్టీతో, అధికారులతో ప్రజలకి పనులను చేయించడంలో సత్తా ఉన్న వ్యక్తిగా అందరికీ తెలిసిన వాడు, అందరివాడుగా పేరొందిన రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలనీ ప్రజలు, యువకులు చేర్చిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఇక్కడ రాజకీయంగా అతడు ఓ పార్టీ వైపున పోటీ చేయాలని జిల్లా స్థాయి నుండి, స్థానిక పెద్ద నుంచి కూడా చర్చలు గ్రామంలో చర్చించుకోవడం జరుగుతుంది, అయితే ఈ ఉత్కంఠ అంతటికీ కూడా మరికొద్ది రోజుల్లో సమాధానం దొరికే అవకాశం లేకపోలేదని చెప్పవచ్చు.

# అంగరంగ వైభవంగా గణేష్ మహారాజ్ ఉత్సవాలు

### - రేసు సత్తిరెడ్డీ ఆద్వర్యంలో కొలువు దీరిన ఘన నాథుడు

**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్7:** మానుకోట జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో రేసు శత్తిరెడ్డి ఆద్వర్యంలో శనివారం డప్పు వాయిద్యాల నడుమ భక్తులు జై గణేష్ మహారాజ్ కి నినాదాలతో ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ అంగరంగ వైభవంగా గణేశ మహారాజుని ఊరేగింపుతో గణేష్ ఉత్సవ కమిటీ వారు సుందరంగా తీర్చిదిద్దిన మండపంలో రేసు సునీత సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొలువు దీరిన విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు.ఈ సంధర్భంగా నిర్వాహకులు సత్తిష్ రెడ్డి మాట్లాడుతూ విగ్నేశ్వర భక్తులు చేసే ప్రతి పనుల్లో కరుణ కటాక్షాలు చూపించి కోరిన కోర్కెలను తీర్చాలని,ఆయురారోగ్యాలతో సకల సంపదలతో భక్తులందరూ సంతోషంగా ఉండేలా చూడాలని వెడుకున్నామన్నారు.అలాగే ప్రకృతి విపత్తులు జరుగకుండా చూడాలని,రైతులకు పంటలు మంచిగా సుఖ శాంతులతో జీవించాలనీ ఆ విఘ్న నాయకుణ్ణి వేడుకున్నామన్నారు.అనంతరం విఘ్నేశ్వరుల వారి పూజకు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆర్ఎస్ ప్లాజా కొలువు దీరిన గణనాథుని కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రీ అడుగుజాడల్లోనే నడుస్తూన్న తనయుడు

### - వ్యాపార రంగంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసిన చిలుపూరి రాజేందర్

### - మట్టి గణపతి విగ్రహాల పంపిణితో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రాజేందర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్7:** వ్యాపార రంగంలో అంచలంచెలుగా ఎదిగినవాళ్ళు, తాము సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాల కోసం వినియోగిస్తుంటారు.అలా సేవా కార్యక్రమాలు చేయడంలో ఆత్మ సంతృప్తి కలుగుతుందని చెబుతుంటుంటారు.మట్టితో తయారుచేసిన వినాయకుడి ప్రతిమలను పూజిస్తూ....పర్యావరణ పరిరక్షణ ను రక్షిస్తూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హన్మకొండలో మట్టి గణపతి విగ్రహాల పంపిణితో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ సిమెంట్,స్టీల్ వ్యాపారవేత్త చిలుపూరి రాజేందర్.ఈ సంద్భంగా తొలి అక్షరం స్పెషల్ స్టోరీలో చిలుపూరి రాజేందర్ ప్రస్థానం.తండ్రి చిలుపూరి రాజమౌళి స్థాపించిన వ్యాపార రంగంలో తనయుడు చిలుపూరి రాజేందర్ తనదైన ప్రత్యేక ముద్ర వేశారు.



ప్రజాసేవలను కూడా దృష్టిలో పెట్టుకొని వ్యాపార అభివృద్ధి చేయడంతో పాటు వాతావరణ పరిరక్షణను కాపా డేందుకు తన వంతు కర్తవ్యంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలు భక్తులకు అందిస్తూ సమాజ సేవ చేయడం గర్వించదగ్గ విషయం.గత కొద్ది సంవత్సరాలుగా విగ్రహాలను అందజేయడం ప్రతి సంవత్సరము వాటి సంఖ్య అధికం అవుతుంది. అంతేకాక చాలామంది ప్రముఖులకు విగ్రహలను ఇవ్వడమే కాక వాతావరణ పరిరక్షణ తమ బాధ్యతగా తీసుకోవాలని వారికి అవగాహన కలిగిస్తూ వస్తున్నారు.గత 60 సంవత్సరాలుగా సిమెంట్,స్టీల్ వ్యాపారాన్ని తండ్రి వారసునిగా చేపట్టి వ్యాపారాన్ని విస్తరింపజేసి తండ్రికి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకోవడమే కాక ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలలో తన వంతు సహాయకారిగా ఉండటం జరుగుతుంది.పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ.... పేరు ప్రతిష్టల కోసం కాకుండా సమాజ శ్రేయస్సుకోసం కృషి చేస్తున్నారు.

**పింగళి వేంకటేశ్వర రావు: (ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు):** స్నేహశీలి ప్రభుత్వ ఆదేశాలను గౌరవించే వ్యక్తి పర్యావరణం కాపాడాలి అనే తపన ఉన్నవాడు ఇల్లు కట్టడానికి కావలసిన ముఖ్యమైన సిమెంట్ స్టీల్ అందించే వాళ్లకు ప్రతి ఒక్కరి నోటిలో మెలుగుతున్న వ్యక్తీ చిలుపూరి రాజేందర్.

**డాక్టర్ రమేష్:** వ్యాపార రంగంలో రాణించాలనుకునే ఎంతోమంది ఔత్సహిక వ్యాపార వేత్తలలో స్ఫూర్తిని నింపుతున్నారు.

**వైకుంఠం:** తండ్రీ అడుగుజాడల్లోనే నడుస్తూన్న తనయుడు చిలుపూరి రాజేందర్.

**గిరిధర్:** పేరు ప్రతిష్టల కోసం కాకుండా సమాజ శ్రేయస్సుకోసం కృషి చేస్తున్నారు.

**నాగ కిషన్:** వ్యాపార రంగంలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకున్న చిలుపూరి రాజేందర్

**నిమ్మ మోహన్:** తన వ్యాపార రంగంలో విజయవంతమైన వ్యాపారవేత్తగా మారడం అభినందనీయం.

**బండారి కుమారస్వామి:** నిత్యం వ్యాపార కార్యకలాపాల్లో బిజీగా వుంటూనే, సాయం కోసం ఎదురుచూసేవారికి తనవంతు సాయం చేస్తుంటారు రాజేందర్.

**డాక్టర్ వెంకట్:** వ్యాపార రంగంలో రాణిస్తూ, సేవా కార్యక్రమాల్లో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న రాజేందర్

**ఏసీబీ శ్రీనివాస్:** మట్టి గణపతి విగ్రహాల పంపిణితో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రాజేందర్ ఆలోచన అందరు పాటించాలి.

# వెలుగులోకి వచ్చిన సమాచారం

### - కొస కట్టని చూడని ఎమ్మెల్యే..ఆయకట్టు రైతుల ఆవేదన

### - ఫోటోలకే ఫోజులిచ్చిడా.? ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల రైతులు



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్7:** ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని నర్సింహులపేట గ్రామ పరిధిలోని "బంధం చెరువు" కట్ట తెగి వందలాది ఎకరాలు నష్టం వాటిల్లింది. ఆ చెరువు కట్టను గురువారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ పరిశీలించడానికి వెళ్లారు. ఇదే క్రమంలో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయామని, చెరువు కోసకట్టవరకు రావాలని ఎమ్మెల్యేతో విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని బాధిత రైతులు వాపోయారు.ఇదే అంశంపై సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది.తెగిన కట్టను చూడకుండా కొస్సకట్ట వరకు వచ్చి ఫొటోలు దిగేందుకేనా ఎమ్మెల్యే వచ్చిండా.? అని బాధిత రైతులు ఆరోపించారు.గుడ్డి గవర్నమెంట్ దున్నపోతు ఈనింది అంటే..దొడ్లను కట్టేసినట్టు ఉన్నది.అంటూ రైతులు ఎమ్మెల్యే తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని బంధం చెరువు తెగిన కట్టను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పిచ్చిరాంతండా మీదుగా ట్రాక్టర్ నడుపుతూ చెరువు మత్తడి దగ్గరికి వచ్చారు. చెరువు తెగిన ప్రాంతం చూడకుండా మత్తడి వద్ద అగడంతో రైతులు తెగిన కట్టను పరిశీలించాలని కోరారు. దీంతో చెరువు కట్ట ఎక్కి తెగిన ఆ ప్రాంతానికి వెళ్లకుండా మత్తడి చివరి కట్ట కింద మత్తడి కొట్టుకపోయిన పొలాన్ని మాత్రమే పరిశీలించి వెనుదిరగడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెగిన చెరువు కట్టను పరిశీలించకుండా ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. దీని కోసమేనా ఎమ్మెల్యేకు ఓట్లు వేసి గెలిపించుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్7:** తిరుమలాయపాలెం మండలం రాకాసితండాలో 70 కుటుంబాలకు బంధం పల్లిలో 150 కుటుంబాలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సొంత ఖర్చు తో నిత్యావసర సరుకులను పంపించగా వాటిని పంపిణీ చేశారు.అకేరు వరద ప్రభావం తో రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు.నిన్న రాకాసి తండా గ్రావారికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అందులో భాగంగా ప్రభుత్వం వరద బాధితులకు ఇస్తున్న సాయం తో పాటుగా తన వంతు సాయం గా 70 కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఆయన సొంత ఖర్చుతో ఇచ్చారు.ఆ సరుకులను రాకాసి తండా గ్రామస్తులు కు స్థానిక నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేందర్ రావు మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీను వీరభద్రంసునీల్ అందజేశారు.



# తిరుమలాయపాలెంలో కొలువుదీరిన వినాయక విగ్రహాలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్7:** తిరుమలాయ పాలెం మండలం లోని పిండిప్రోలు మేడిదిపల్లి కాకరవాయి సోలిపురం బీరోలు పాతర్లపాడు జల్లేపల్లి కొక్కిరేణి ఎర్రగడ్డ వెదుళ్ల చెరువు ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. వినాయక చవితి సందర్భంగా ఆయా గ్రామం లో భక్తులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం జరిగింది.భక్తులు ప్రత్యేక పూజలు చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేకంగా అందమైన మండపాలు ఏర్పాటు చేశారు. ఈ రోజు నుంచి తొమ్మిది రాత్రులపాటు గణనాథులు కొలువుదీరనున్నారు. భక్తులతో పూజలందుకొనున్నారు. మహిళలలు చప్పట్లతో, కోలాటాలతో సందడి చేయనున్నారు ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద దంపతులు పీటలపై కూర్చోని ప్రత్యేక పూజలు చేశారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్7:** తొర్రూరు,దంతాలపల్లి, మరిపెడ మండలాల్లోని వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ సందర్శించి జ్వరపీడితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పారిశుధ్యానికి సంబంధించి తగిన సూచనలు ఇచ్చారు.ఈ సంద్భంగా తొర్రూరు మండలంలోని వెంకటాపురం గ్రామాన్ని సందర్శించారు.అదేవిధంగా దంతలపల్లి మండలాన్ని,మరిపెడ లోని సీతారాం తండ,ఉల్లెపల్లి లో తనిఖీలు నిర్వహించారు.

# మానవత్వం చాటుకున్న పంచాయతీరాజ్ ఉద్యోగులు

**- రాకాసి తండా నిరాశ్రయులకు**

**- 45 వేల రూపాయల విలువగల వంట పాత్రల వితరణ**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్7:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశయులుగా ఉన్న రాకాసి తండా గ్రామ ప్రజలు అవస్థలు చూసి చెల్లించి పోయిన పంచాయతీరాజ్ ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు.ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ సారథ్యంలో మండల పంచాయతీ కార్యదర్శుల సహకారంతో రాకాసి తండా గ్రామ ప్రజలకు 45 వేల రూపాయల ఖర్చుతో 49 మంది కుటుంబాలకు తమ సొంత ఖర్చులతో వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ....కనీవిని ఎరగని భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన రాకాసి తండా గ్రామ ప్రజలకు ప్రభుత్వం ఎంతగానో చేయూతనిస్తుందని అహర్నిశలు కష్టపడి గ్రామాన్ని యథాస్థితికి తీసుకొస్తున్నామని గ్రామంలో శానిటేషన్ రోడ్ల మరమ్మతులు దోమల నివారణకు బ్లీచింగ్ ఫాగింగ్ అంటువ్యాధులు ప్రబలకుండా నిత్యం వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామస్తులు వరద ఉధృతిలో కట్టుబట్ట తప్ప ఏమి మిగలేదని వారికి వంట సామాగ్రిని మా పంచాయతీ రాజ్ కార్యదర్శుల ద్వారా 45 వేల రూపాయల ఖర్చుతో 49 మంది కుటుంబాలకు వంట సామాగ్రిని అందించినందుకు సంతోషంగా ఉందని ఇంకా ఎంతోమంది వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ఎందరో మహనీయులు ఉన్నారని వారందరూ ఆ గ్రామానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ, సీనియర్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, బానోత్ బాలాజీ నాయక్, వినోద్ కుమార్, రమేష్, భాస్కర్, అఖిల్ రెడ్డి, రాజ్ కుమార్, అంజయ్య, కోటేశ్వరావు, ప్రణయ్, మహేందర్, సత్యనారాయణ, అనూష, దీప్తి, ఉష, రేవతి, రమ్య, సోనాలి, ప్రియాంక, భద్రమ్మ, అనిత, భవ్యలు సహకారం అందించారు.

---

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**- ఎస్సై సురేష్‌ని శాలువాతో సత్కరించిన భక్త బృందం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్7:** నర్సింహులపేట మండల కేంద్రంలో చౌరస్తా లో శనివారం శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించి అనంతరం నూతన ఎస్సై సురేష్ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా సాల్వతో భక్త బృందం అందరు కలిసి ఎస్ఐ సన్మానం చేశారు అనంతరం అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి నర్సింహులపేట మండల కేంద్రంలో విఘ్నేశ్వర స్వామి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నాము ఎలాంటి గొడవలులేకుండా అందరితో ప్రజలతో ఈ కార్యక్రమాన్ని ఎల్లవేళలా కొనసాగుతుందని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. విగ్నేశ్వర స్వామికి దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వర స్వామికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సాంప్రదాయ వస్త్రాలు ధరించి పిల్లలు, పెద్దవాళ్ళు, మహిళలు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తారు ఈ వినాయక చవితికి. పండుగ సందర్భంగా చెక్క భజనలు, కీర్తనలు, మేళ తాళాలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.ఎంత పెద్ద విగ్రహం అయినా ఎంత ఖరీదైన విగ్రహం అయినా చేతి వృత్తులచే చేసిన మట్టి గణపతి వారి ఇంటి నుంచి తీసుకువచ్చిన తర్వాత మాత్రమే పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు పూజలు నిర్వహించనున్నారు. తొమ్మిది రోజులు అంటే నవరాత్రులు ఎంతో భక్తితో ఉదయం, సాయంత్రం చెక్క భజనలు, కీర్తనలు, మేళ తాళాలతో వినాయకునికి పూజలు జరుపుకుంటారు. మండల కేంద్రంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు గ్రామంలో యువత, మహిళలు, రైతులు, వ్యాపారస్తులు వివిధ రకాలైన పద్ధతులను ఆచరించి వారు పూజలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజులు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తారు. పరిసర ప్రాంతాల నుంచి కూడా చెక్క భజనలు, కీర్తనలు, మేళ తాళాలు వీక్షించడానికి వస్తారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర భక్త బృందం అధ్యక్షులు బత్తుల రమేష్,భక్త బృందం సభ్యులు కే జగదీశ్వర్, ఏరా నాగి రమేష్,మాజీ దేవస్థానం చైర్మన్ మిర్యాల వెంకన్న,ఆర్యవైశ్య జిల్లా నాయకులు బొల్లం మోహన్ రావు,సంపేట సమ్మయ్య,శ్రీను,సిహెచ్ విక్రమ్, యాకయ్య,మొగుల గాని యాదగిరి,భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# యువత యూత్ అసోసియేషన్ గణపతి నవరాత్రి ఉత్సవాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్7:** నెక్కొండ మండల కేంద్రంలోని యువత యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరంగం సంపత్ ఆధ్వర్యంలో మానవ మనుగడకు చెట్టు జీవ నాధార ఆధారమని జాతీయ మహానంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపీ సీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా అంబేద్కర్ సెంటర్లో వెలుగ పండ్ల మొక్క నాటడం జరిగింది.రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...ఈ సంవత్సరం ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో పంటలు పండించి దిగ్విజయంగా రైతులు,కార్మికులు, వ్యాపారవేత్తలు లాభాలతో ముందుకు వెళ్లాలని గణనాథుని ప్రతిష్ట లో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా యువత యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరంగం సంపత్ మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలుగా అంబేద్కర్ సెంటర్లో నెక్కొండ మండల కేంద్రంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గణపతి ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయాలని ఉద్దేశం తో మొక్కనాటి గణనాథుని ప్రతిష్ట కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీపాల్ రెడ్డి,మెడం సురేష్, కుసుమ చెన్నకేశవులు,గంధం సుధాకర్,మేర్గు విజయ్,కొల్లి రామచంద్ర రెడ్డి,ఎండి అన్వర్ పాషా, పేరళ ఉపేందర్,కొల్లు హరి శ్రీరంగం శ్రీనివాసు,జీజుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నములు తొలగుగాక విఘ్న నివారణ చతుర్థి వేడుకలు

**- విపత్తులు రాకుండా విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు**

**- అర్చకపురోహితులు దాస్యం రంగనాధస్వామి ప్రారంభం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్7:** గుంటూరు పల్లె గ్రామం నర్సంపేట మండలం వరంగల్ జిల్లా శ్రీరామలయ ప్రాంగానంలో వినాయక నవరాత్రోత్సవాలు ఆ గ్రామ పురోహితులు దాస్యం రంగనాధ స్వామి విఘ్న వినాయక విస్వక్షేనా పూజాధికాలు ప్రతిష్ట పూజా నవగ్రహ ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,డెసింగ్ రావు,వెంజటేశ్వర్లు,గద్దె శ్రీనివాస్, కారణాటి పార్వతమ్మ భక్తుల మధ్య వేడుకలు జరిగాయి.అర్చకులు రంగనాధస్వామి మాట్లాడుతూ... ఈ నవరాత్రులు పిల్ల పాప పెద్దలు మహిళలు అందరూ కూడా విఘ్నములు తొలగాలనీ క్రమశిక్షణ పాటించి దృఢ సంఖల్పముతో వచ్చే ఉపద్రవాలు రావోద్దని,వినాశకర అడ్డంకులు రావోద్దని మనస్ఫూర్తిగా క్రమశిక్షనతో మనము పూజాధికాలు చేస్తే ఆ వరసిద్ధి వినాయకుడు విఘ్న నాయకుడు విశ్వశాంతి చేకూర్చు క్షామం లేకుండా చూస్తాడని,ఆ విఘ్నేశ్వరుడు జ్ఞానమూర్తి అయిన పరమశివుడు,ఆనంద స్వరూపిణి అయిన శక్తి కలసి ఏకరూపమై,వినాయకుడిగా మనల్ని అనుగ్రహిస్తూన్నాడు. 'గణానాం పతిః గణపతిః' అన్నారు, దేవ దానవ మానవులందరికీ అధ్యక్షుడూ, ఆరాధ్యుడూ ఆ విఘ్నేశ్వరుడు (వినాయకుడు) నేడు వినాయక చవితి కావున నీకున్న దాంట్లో ఆర్థులకు ఆర్థిక సహకారాన్ని అందించాలనీ అపుడే దైవానుగ్రహం కలుగుతుందని చెప్పారు.అనంతరం అందరికి ఆశీర్వచనములు ఇచ్చి తీర్ధ ప్రసాదముతో వినాయక నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు ప్రారంభం అయ్యాయనీ తెలిపారు.

# ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌నీ కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్7:** టిపిసిసి అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురు కోళ్ల రమేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**- జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్7:** రోడ్డు క్రాస్ చేస్తుండగా టూ వీలర్ ను ఢీ కొట్టిన ఆర్టిసి బస్సు.ఇద్దరికీ కాళ్లు విరుగగా మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది.వీళ్ళు వెలి కట్టే గ్రామానికి చెందిన వారిగా తెలుస్తుంది.ఆగకుండా వెళ్లిపోయినఆర్టీసీ బస్సు డ్రైవర్. సమాచారం తెలియాల్సి ఉంది.

# జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

**మహబూబాబాద్ జిల్లా:** 1.కొత్తగూడ :1.2, 2.గంగారాం : 14.6, 3.బయ్యారం : 16.8, 4.గార్ల : 14.2, 5.డోర్నకల్ :13.2, 6.కురవి : 20.2, 7.మహబూబాబాద్ : 37.2, 8.గూడూరు : 16.0, 9.కేశముద్రం : 14.4, 10.నెల్లికుదుర్ : 19.2, 11.నర్సింహులపేట :36.8, 12.చిన్నగూడూర్ : 10.4, 13.మరిపెడ : 46.8, 14.దంతలపల్లి : 23.2, 15.తొర్రూరు : 22.4, 16.పెద్దవంగార : 8.4,

మొత్తం: 315.0 ఎంఎంఎస్ ,

జిల్లా వ్యాప్తంగా: 19.7ఏంఏంఎస్

# ప్రజల ముందస్తు జాగ్రత్త వల్లనే చాలా మంది ప్రాణాలు రక్షించుకోగలిగారు

**- ఎస్కే సుబాన్ ఒక్కడే 9 మంది ప్రాణాలు కాపాడితే ఖమ్మంకు ముగ్గురు మంత్రులు ఉండి ఒక్కరి ప్రాణాలు కూడా కాపాడలేకపోయారు**

**- కొప్పుల ఉపేందర్ రెడ్డి బిఆర్ఎస్ మండల నాయకులు**






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్7:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజల ప్రాణాలను కాపాడడంలో వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని పాలేరు బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా ఒక్క ప్రాణాన్ని కూడా రక్షించలేకపోయారని ఇలాంటి నాయకులు రాజకీయాలకు పనికిరారని ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఎస్.కె సుభాన్ ఒక్కడే తన ప్రాణం ఫణంగా పెట్టి 9 మంది ప్రాణాలు కాపాడితే ఇంతవరకు ప్రభుత్వం తన సాహసాన్ని గుర్తించలేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే తన పేరు రెండు తెలుగు రాష్ట్రాలలో మారుమోగుతుంటే ప్రభుత్వం అతనికి తగిన గుర్తింపు ఇవ్వకపోవడం మన తెలంగాణ రాష్ట్రానికి అవమానమని వారు అన్నారు.వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచిన యాకూబ్, సైదాబీ మరణాలకు ఖమ్మం మంత్రులే కారణమని, యాకూబ్ కుటుంబంతో 35 సార్లు చరవాణిలో మాట్లాడి కూడా వారి ప్రాణాలు కాపాడలేకపోవడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజల ప్రాణాలు రక్షించలేకపోవడమే కాకుండా మేము తీసుకున్న జాగ్రత్తల వల్లే రాష్ట్ర ప్రజల ప్రాణాలు కాపాడమని తప్పుడు ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను ఖమ్మం మంత్రులు మోసం చేస్తున్నారని, ప్రజలు ముందస్తు జాగ్రత్త వల్లనే వారి ప్రాణాలు వారు కాపాడుకున్నారు తప్ప, ఇందులో ప్రభుత్వ ప్రమేయం లేదన్నారు. వరద ప్రభావిత గ్రామాలైన రాకాసితండా, రావి చెట్టు తండా, జల్లేపల్లి, బంధంపల్లి గ్రామాల్లో, కూసుమంచి మండలం జక్కేపల్లి, తుమ్మల తండా, నాయకన్ గూడెం, పాలేరు, నానుతండా, నర్సింహులగూడెం గ్రామాల్లో ఇంతవరకు వారికి ఎటువంటి నష్టపరిహారం అందించకపోగా కనీసం కొన్ని గ్రామాల వారిని పరామర్శించడానికి కూడా వెళ్లలేదని బాధిత ప్రజలు కన్నీరు కారుస్తున్నారు. వరదల్లో కొట్టుకుపోయిన చెరువు కట్టలతో పాటు రోడ్లను కూడా ఇంతవరకు మరమ్మతు పనులు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ తప్పులకు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతరని దానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు.

# గణనాధుని దర్శించుకున్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్7:** నెక్కొండ మండల కేంద్రం ఖచ్చిర్ బండ ప్రాంతంలో ఏర్పాటు చేసినటు వంటి గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని వేడుకున్న మారం రాము,కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,కొమ్ము రమేష్ యాదవ్,తాటిపెల్లి శివకుమార్,కొనిజేటి బిక్షపతి, రావుల భాస్కర్ రెడ్డి,దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేష్,ఈదునూరి వెంకటేశ్వర్లు,కొయ్యడి శ్రీనివాస్, కొంకాల కుమార్,దొమ్మటి సతీష్,గోలి రంజిత్ కుమార్,గోలి రాజేష్,కొయ్యడి వినీష్,మహమ్మద్ జహీర్,నజీర్,రతీష్ కుమార్, రవీందర్,రోహిత్,రమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీఐ కానిస్టేబుల్ మృతి



**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్7:** నర్సంపేట పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ గన్ మెన్ గా పనిచేస్తున్న కొమురం జగన్నాథం అనే కానిస్టేబుల్ గుండె పోటుతో మృతి చెందడం జరిగింది.మృతుడి స్వస్థలం మంగపేట మండలం చింతకుంట అయితే ఆకస్మికంగా మరణించిన గన్ మెన్ కుటుంబానికి సిఐ తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి విచారం వ్యక్తం చేయడం జరిగింది.

# సియం రెవంత్ రెడ్డిని కలిసిన నేషనల్ అథ్లెటిక్ దీప్తి

**- దీప్తి జీవాంజికి రూ.కోటి నజరానా**

**- గ్రూప్-2ఉద్యోగం**

**- వరంగల్ నగరంలో 500 గజాలు**

**- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,గ్రామస్తులు**

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్7:** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన అథ్లెట్ దీప్తి జీవాంజి పారిస్ పారాలంపిక్స్ లో కాంస్యం గెలుచుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో వారిని కలిశారు.ఈ సందర్భంగా సీఎం జీవన్జి దీప్తిని అభినందిస్తూ భారీ నజరానా ప్రకటించారు.ఆమెకు రూ. కోటి నగదుతో పాటు గ్రూప్–2 ఉద్యోగం,వరంగల్ లో 500 గజాల స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు.దీప్తి కోచ్ కు రూ.10 లక్షలు నజరానా ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.ఈ సందర్భంగా కల్లెడ గ్రామస్థులను దీప్తి తల్లిదండ్రులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిఎం ను కల్పించారు.పార్టీ బలోపేతం లో వారి కృషి గురించి చెప్పగా సీఎం అభినందించారు.మరో వైపు పారా గేమ్స్ క్రీడాకారులకు శిక్షణ, ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,దీప్తి తల్లిదండ్రులు యాదగిరి, ధనలక్ష్మి, కోచ్ నాగపురి రమేష్, అథ్లెటిక్ మృదుల, వర్ధన్నపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్ రావు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్, వడ్లకొండ రమేష్, మేడగాని యాకయ్య, ముదురకొల నాగరాజు, ఏన్నమనేని వెంకటేశ్వర్లు, ముదురకోల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



